క్లుప్తంగా

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ సరస్వతి

వైరారూరల్: మండలంలోని తాటిపూడి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీఓ పి.సరస్వతి ప్రారంభించారు. రైతులు దళారులకు కాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ పంట దిగుబడులను విక్రయించుకోని బోనస్‌తో లబ్ధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ మయాన్ మంజుఖాన్, ఐకేపీ ఏపీఓ శ్యామ్, ఎంపీఓ జ్యోత్స్నదేవి, తాజా మాజీ సర్పంచ్ భట్టా పెద్దభద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ మన్నెం సత్యనందం, బండి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

వైరా: వైరాలోని వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని సీపీఐ వైరా నియోజకవర్గ కార్యదర్శి యర్రా బాబు శుక్రవారం వైరా తహసీల్‌లోని అధికారులకు వినతిపత్రం అందజేశారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు గిట్టుబాటు ధర కల్పించాలని వినతిలో పేర్కొన్నారు. యమాల గోపాలరావు, మిట్టపల్లి రాఘవరావు, గారపాటి అశోక్, కొండా రామకృష్ణ, షేక్. షరీఫ్, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరెడ్డి తదితరులున్నారు.

పంచారామాలకు ప్రత్యేక బస్సులు

సత్తుపల్లిరూరల్: కార్తీకమాసం సందర్భంగా సత్తుపల్లి డిపో నుంచి అన్నవరం, పంచారామాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి తెలిపారు. అన్నవరంకు ఈ నెల 3, 10, 14, 17, 24వ తేదీల్లో 64099 సర్వీస్‌తో డీలక్స్ బస్సులు నడుపుతామని.. ఛార్జీ రూ.530గా నిర్ణయించినట్లు తెలిపారు. అదే విధంగా పంచారామాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, ద్రాక్షారామం క్షేత్రాలను ఈ నెల 3, 10, 17, 24వ తేదీల్లో 64097 సర్వీస్‌తో డీలక్స్ బస్సులు ఏర్పాటు చేశామని, ఛార్జీ రూ.1,500 ఉంటుందని తెలిపారు. ఈ బస్సులకు ఆన్‌లైన్ రిజర్వేషన్ సదుపాయం కల్పించాలమన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దరఖాస్తు చేసుకోండి

కారేపల్లి: తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్, వైరా బాలికలు-1ను కారేపల్లిలోని ఎస్ఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల భవన సముదాయంలో నిర్వహిస్తున్న మైనారిటీస్ గురుకులాల్లో ఖాళీగా ఉన్న పీజీటీ - తెలుగు ఔట్ సోర్సింగ్ ఉద్యోగానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరని ప్రిన్సిపాల్ ఎం.శైలజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, బీ.ఎడ్, పీజీ అర్హత కలిగి 55శాతం ఉత్తీర్ణత కలిగి ఉండి, బోధనలో కనీసం 3 సంవత్సరాలు అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 4వ తేదీ లోపు దరఖాస్తు అందించాలని, మరిన్ని వివరాలకు 97041 49212 ఫోన్ నంబర్ సంప్రదించాలని కోరారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

ఎర్రుపాలెం: మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను విద్యుత్ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ అనూష మాట్లాడారు. గ్రామంలో లో వోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు గానూ అవసరమైన చోట్ల కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో లైన్‌మెన్ నారాయణరెడ్డి, ఏఎల్ఎం వంశీ, జేఎల్ఎం కృష్ణయ్య, మాజీ సర్పంచ్‌లు తదితరులున్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

తల్లాడ: మండలంలోని అంజనాపురంలోని కోదండ రామాలయం వద్ద శుక్రవారం అయ్యప్ప మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి.. పాలు, పండ్లు అందించారు. కిన్నెర వెంకటేశ్వరరావు, జ్యోతి దంపతులు అన్నదానం చేశారు. ఈ సదర్భంగా ప్రత్యేకపూజలు చేశారు.

మెస్ చార్జీల పెంపుపై విద్యార్థినుల హర్షం

వైరారూరల్: రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థిని, విద్యార్థుల సౌకర్యార్థం మెస్ చార్జీలు పెంచడం పట్ల మండలంలోని వైరా, ముసలిమడుగు మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో రూ.26 ఉన్న మెస్ ఛార్జీలను, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలు రూ.46కు పెంచడం అభినందనీయమన్నారు.

ఘనంగా దీపావళి వేడుకలు



గ్రామ గ్రామాన దీపావళి వేడుకలను గురువారం, శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తెల్లవారుజామునుంచే ఇళ్ల ఎదుట దీపాలు వెలిగించారు. ఆలయాలు, ఇళ్లల్లో లక్ష్మీదేవికి పూజలు నిర్వహించారు. సాయంత్రం నుంచే చిన్నాపెద్ద తేడా లేకుండా టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఆయా ప్రాంతంలో జరిగిన వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లి: టపాసులు కాల్చుతున్న ఎమ్మెల్యే రాగమయి



ముదిగొండలో..



తల్లాడ: పూజ చేస్తున్న దంపతులు



చింతకాని: లచ్చగూడెంలో కాకర పూలు కాలుస్తున్న మహిళలు



ఎర్రుపాలెం: సఖినవీడు గ్రామంలో..



సత్తుపల్లిటౌన్: కాకరవత్తులు వెలిగిస్తున్న చిన్నారులు



వేంసూరులో..



కొణిజర్ల: మతాబులు కాలుస్తున్న దృశ్యం

మెరుగైన సేవలు అందించండి

సత్తుపల్లి: ప్రభుత్వం ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదేశించారు. శుక్రవారం గంగారం పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసి.. రికార్డులు పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఎల్లప్పుడు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. అదే విధంగా బేతుపల్లి చెరువులో 3.30 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం రామానగరంలో ఐకేపీ ద్వారా సన్నరకం, లావు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమాలలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, ఎంపీడీఓ నాగేశ్వరరావు, అవినాష్, ఐకేపీ ఏపీఎం సుబ్బారావు, వ్యవసాయాధికారి వై.శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌బాబు, వెంకట్రామిరెడ్డి, సాయిలు, నర్సింహారావు, చెన్నారావు పాల్గొన్నారు.



సత్తుపల్లి: గంగారం పీహెచ్‌సీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి, నాయకులు

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

పెనుబల్లి: సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన 17 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ రూ.17,01,972 ల చెక్కులను ఎమ్మెల్యే మట్టా రాగమయి శుక్రవారం అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నీరజా చౌదరి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

విద్యుత్ ఉద్యోగుల పొలంబాట

చింతకాని: మండలంలోని వందనం గ్రామంలో విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ మండల ఏఈ చావా శ్రీధర్ మాట్లాడుతూ.. వంగిన, విరిగిన స్తంభాలు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్థంభాలు, తీగలను సరిచేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో పలువురు రైతులు సంబంధించిన విద్యుత్ సమస్యలను అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ సబ్ ఇంజనీర్ సందీప్, లైన్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, లైన్‌మెన్ కిషన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలపల్లిలో..

కొణిజర్ల: మండలంలోని తుమ్మలపల్లిలో విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమం శుక్రవారం



చింతకాని: వందనంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ అధికారులు

నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దగోపతి ట్రాన్స్‌కో ఏఈ రాయల సురేష్ మాట్లాడారు. రైతులు విద్యుత్ మోటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మధిర: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పృథ్వీరాజ్ నాయక్ తెలిపారు. మధిర పట్టణంలోని టీవీఎం పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. యాంటీ టొబాకో, యాంటీ స్మోకింగ్, గంజా, కొకైన్ తదితర మత్తు పదార్థాలతో పాటు పాన్ పరాగ్, విమల్ వంటి హానికర పదార్థాలను తీసుకోవద్దన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. చదువుకునే విద్యార్థులు సెల్‌ఫోన్ మోజులో పడి బెట్టింగ్, పబ్‌జీ గేమ్‌లకు బానిసలు అవుతున్నారని తెలిపారు. జానపద కళాకారుడు, హెల్త్ సూపర్‌వైజర్ లంకా కొండయ్య



మాట్లాడుతున్న పృథ్వీరాజ్ నాయక్

జానపద ఆరోగ్య గీతాలతో పిల్లలను అలరించారు. అనంతరం విద్యార్థులకు చిరు వ్యాధులకు చికిత్స చేసి తగిన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



15వ బెటాలియన్‌లో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం 15వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్‌డీ రంగారెడ్డి పాల్గొని పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్‌డీ రంగారెడ్డి, అధికారులు సిబ్బందిచే రాష్ట్రీయ ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమర వీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

కొణిజర్ల/తల్లాడ: అమరవీరుల స్ఫూర్తితో పీడిత వర్గాల తరుపున పోరాటానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ వైరా డివిజన్ నాయకుడు గోగుల సోములు, టీయుసీఐ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్.కె.లాల్‌మియా తెలిపారు. అమర వీరుల వారోత్సవాల సందర్భంగా కొణిజర్ల మండలంలోని ఎల్లన్న నగర్‌లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి అమర వీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అదే విధంగా తల్లాడలో టీయూసీఐ అధ్యక్షుడు పటాన్ నాగుల్‌మీరా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో లాల్‌మియా పాల్గొని అమరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ల్లాడ ఏరియా కమిటీ నాయకులు రమేష్, సోంద్, కృష్ణ, అబ్రహాం తల్లాడలో.. బాబు, లాల్‌సింగ్, బల్లిపద్మ, వెంకన్న, నరసింహారావ పాల్గొన్నారు.

సెల్ ఫోన్లు అప్పగింత

ముదిగొండ: మండలంలోని మేడేపల్లి, ముదిగొండకు చెందిన ముగ్గురు సెల్‌ఫోన్లు పోగుట్టుకోగా.. వారి సెల్ ఫోన్లను ముదిగొండ సీఐ మురళి ఆధ్వర్యంలో సిబ్బంది విచారించి పట్టుకున్నారు. వాటిని శుక్రవారం రాత్రి బాధితులకు సెల్‌ఫోన్లను అప్పటించారు.

దాడులను అరికట్టాలి

వైరా: మహిళలపై జరుగుతున్న హింస దాడులను అరికట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తులతో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బొంతు సమత, ఐద్వా పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం బాధ్యులు మాడపాటి సుజాత, గుమ్మ వెంకట సాయి లక్ష్మీ, బత్తుల ప్రమీల, భూక్యా విజయ, బందెల అమృతం, తోట పద్మా, రవళి తదితరులు పాల్గొన్నారు.

● **ముదిగొండ:** మండలంలోని చిరుమర్రిలో గురువారం రాత్రి ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సదర్భంగా ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, అరుణ మాట్లాడారు. కార్యక్రమంలో ఐద్వా ప్రతినిధులు సులోచన, రాణి, లలిత, కల్యాణి, నాగమణి పాల్గొన్నారు.

ఇండియన్ పసిఫిక్ స్పోర్ట్స్ ఫెడరేషన్ పోటీలకు ఎంపిక

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మదర్‌థెరిస్సా ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ విద్యార్థి వి.యశ్వంత్‌కుమార్ ఇండియన్ పసిఫిక్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వారు నిర్వహించే నేషనల్ ఫెడరేషన్ కప్‌కు తెలంగాణ క్రికెట్ టీమ్‌కు నాయకత్వం వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జె.కుమార్‌రాజా తెలిపారు. ఈ సందర్భంగా వి.యశ్వంత్‌కుమార్‌ను కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ సత్యనారాయణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ, అధ్యాపకులు అభినందించారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ..

చింతకాని: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య భార్య భారతమ్మను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. పుల్లయ్యను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయటంతో ఆయన భార్య గుండెపోటుకు గురై చికిత్స పొందగా.. నాయకులు పరిశీలించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెంకట్రామయ్య, నాయకులు రమేష్, హనుమంతురావు, రత్నాకర్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ సేవలు ప్రశంసనీయం

ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



వైరా: ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వైరా/తల్లాడ/ఎర్రుపాలెం: మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ సేవలు ప్రశంసనీయమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గురువారం వైరా, ఎర్రుపాలెం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, తల్లాడ పట్టణంలోని రింగ్ రోడ్ సెంటర్‌లో ఇందిరమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి.. ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల, పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, దానియేలు, నర్సింహారావు, కాంగ్రెస్ నాయకులు రఘుపతిరెడ్డి, శ్రీనివాసరావు, కిరణ్, ప్రసాద్, నర్సింహారావు, పిచ్చిరెడ్డి, లక్ష్మణరావు, కృష్ణారావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘సెల్యూట్’ లఘు చిత్రం విడుదల

వైరా: వైరాలోని ఏసీపీ కార్యాలయంలో గరిడేపల్లి సాయి కుమార్ తెరకెక్కించిన సెల్యూట్ షార్ట్ ఫిల్మ్‌ను గురువారం వైరా ఏసీపీ ఎం.ఏ రెహమాన్ విడుదల చేశారు. మత్తు పదార్థాల నిర్మూలన కోసం ఇటువంటి సందేశాత్మక లఘు చిత్రాలను ప్రోత్సాహించాలని ఆయన కోరారు. లఘు చిత్రం తెరకెక్కించిన సాయి కిరణ్‌ను అభినందించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చింతకాని: మండలంలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన లబ్ధిదారుడు పోలోజు ఉపేంద్రాచారికి గురువారం కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ సీఎం సహాయ నిధి చెక్కును పంపిణీ చేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం భట్టి సిఫార్సుతో మంజూరైన రూ.45 వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిన్నం బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

తల్లాడ: తల్లాడ టౌన్ ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తల్లాడ విద్యుత్ ఏఈ రాయల ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తల్లాడ, నారాయణపురం, మల్లారం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గుతుందని వినియోదారులు సహకరించాలని కోరారు.

మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

కల్లూరురూరల్: నీట్‌లో మెరుగైన ర్యాంకులతో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులను కల్లూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యాన శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి స్వరూప, ఖమ్మంపాటి స్నేహ, ఉబ్బన ఆకాంక్ష, నల్లగట్ల మహతి, టి.ఉదయ్‌కుమార్, సయ్యద్ వసీముద్దీన్, ఉబ్బన పణీంద్రతో పాటు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పసుమర్తి చందర్‌రావును కూడా సన్మానించారు. సంఘం కల్లూరు పట్టణ, మండల అధ్యక్షులు నగేష్, శ్రీనివాసరావుతో పాటు సముద్రాల పుల్లారావు, సోమేశ్వరరావు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

మేరీమాత ఉత్సవం

కల్లూరు: కల్లూరులోని ఆర్‌సీఎం చర్చి, పెద్దకోరుకొండి విచారణ పరిధిలో శుక్రవారం మేరీమాత ఉత్సవాన్ని క్రైస్తవ భక్తులు ఘనంగా జరుపుకున్నారు. అక్టోబర్ ఒకటి నుంచి నవంబర్ ఒకటి వరకు కతోలిక క్రైస్తవ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు ముగిసాయి. ఈ సందర్భంగా కల్లూరు, పెద్దకోరుకొండిలలో ప్రధాన రహదారులపై జపమాల మాత స్వరూపంతో పల్లకిలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు జోజిబాబు, రాజు, సురేష్, ఆనంద్, విజయ్‌లతో పాటు ఉపదేశకులు, క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కూనంనేని నివాళి..

కారేపల్లి: మండలంలోని చీమలపాడు గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది భాగం మాధవరావు మాతృమూర్తి భాగం భ్రమరాంబిక(75) అనారోగ్యంతో మృతి చెందారు. కాగా.. గురువారం చీమలపాడు గ్రామంలో భ్రమరాంబిక మృతదేహాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో సీపీఐ నాయకులు సుధాకర్, ధన్‌రాజ్, కరుణాకర్, అనంతరామయ్య ఉన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

వేంసూరు: ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీఓ రంజిత్ కుమార్ అన్నారు. శుక్రవారం వేంసూరు రైతు వేదికలో పంచాయతీ కార్యదర్శులకు, కార్మికులకు, అంగన్‌వాడీ టీచర్లకు, ఐకేపీ సిబ్బందికి, పంచాయతీ కార్మికులకు సమగ్ర సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసరావు, సీడీపీఓ కనకదుర్గ, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

కల్లూరు డివిజన్‌లో..

కల్లూరురూరల్: గ్రామ స్థాయిలో ఇంటింటి సర్వే చేసే ఎన్యూమరేటర్‌లకు శుక్రవారం శిక్షణ తరగతులను ప్రారంభించారు. కల్లూరు డివిజన్‌లోని ఆరు మండలాల్లో నిర్వహించే సర్వేకు 696మంది ఎన్యూమరేటర్లను నియమించారు. ఈ మేరకు పవర్



కల్లూరురూరల్: సిబ్బందికి శిక్షణ ఇస్తున్న దృశ్యం

ప్రజంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈనెల 6నుంచి సర్వే చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాంబశివుడు, డీటీ ప్రసాద్, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఐకేపీ ఏపీఎం వెంకటరామారావులు తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులు, చట్టాలపై అవగాహన

బోనకల్: మండలంలోని రావినూతల గ్రామంలో బహుజన అభ్యుదయ సేవాసమితి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆదూరి మణి అంగన్‌వాడీ టీచర్లకు శుక్రవారం మానవ హక్కులు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బహుజన అభ్యుదయ సేవాసమితి వ్యవస్థాపకుడు ఆనందం, హ్యూమన్ రైట్స్ సొసైటీ కొణిజర్ల మండల అధ్యక్షుడు భద్రయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

మధిర: మండలంలోని దిడుగుపాడు గ్రామంలో శుక్రవారం పత్తి, మిర్చి పంటలను మధిర ఏడీఏ ఎస్.విజయచంద్ర పరిశీలించారు. అధిక వర్షాలకు పత్తిలో రసం పీల్చు పురుగులు, గులాబీ రంగు పురుగు ఆశించినట్లు గుర్తించారు. రసం పీల్చు పురుగుల నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా ఇమిడియాక్లోప్రిడ్ 0.3 నుంచి 0.4 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి, స్ట్రెప్టోసైక్లిన్ ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. గులాబీ రంగు పురుగు నివారణకు వేపనూనె 1,500 పీపీఎం 5 మిల్లీలీటర్లు లేదా ప్రొఫెనోఫాస్ 2 మిల్లీలీటర్లు లేదా లామ్డా సైలోత్రిన్ ఒక మిల్లీలీటర్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ జిష్ణు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం, సత్తుపల్లిలలో తాపీవర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పతాకాన్ని తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కంచి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. నాటి నుంచి నేటి వరకు కార్మికులు పొందుతున్న హక్కులు ఏఐటీయూసీ పోరాట ఫలితమేనన్నారు. కార్యక్రమలలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తడికమళ్ల యోబు, తాపీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీనివాసరావు, గురవయ్య, వెంకటి, పుల్లారావు, శివభవాని, వెంకటేశ్వరరావు, శ్రీను, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థికి ఆర్థిక సాయం



విద్యార్థికి నగదు అందిస్తున్న దృశ్యం

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మణపల్లికి చెందిన కాంద్ర కిరణ్ మెడికల్ ఎంట్రన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కరీంనగర్ ప్రతిమ వైద్యశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. శుక్రవారం ప్రవాస భారతీయుడు కొండబోలు సురేష్, కొండబోలు లలిత అక్కాతమ్ముళ్లు వైద్యా విద్యాకు హాస్టల్, పుస్తకాలు ఇతర ఖర్చుల నిమిత్తం రూ.15 వేలు ఆర్థిక సాయం అందించగా.. మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు చేతుల మీదుగా మెడిసిన్ విద్యార్థికి అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుల సూర్యప్రకాష్‌రావు, శ్రీనివాసచారి, పెనుగొండ ఉపేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం అందజేత

కొణిజర్ల: ఖమ్మం నగరానికి చెందిన ఎన్ఆర్ఐ కేశా కిరణ్మయ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 201 మంది బాల బాలికలకు స్పోర్ట్ యూనిఫాం, వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు అవకాశాలను సద్వినియోగం చేసుకుని చక్కగా చదవాలన్నారు. హెచ్ఎం మార్క్, పాఠశాల సిబ్బంది, కేశా సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ వితరణ

బోనకల్: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రానికి కాంగ్రెస్ మండల యువనేత బీపీ నాయక్ శుక్రవారం విద్యుత్ సౌకర్యాన్ని కల్పించటంతో పాటు ఫ్యాన్ వితరణ చేశారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

మధిరరూరల్: మండలంలోని మడుపల్లి, నిధానపురం గ్రామాల్లో శుక్రవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి ఉమా కుమారి మాట్లాడుతూ.. ప్రతీ ఆరు నెలలకు ఒకసారి పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కోసం సిబ్బంది.. బృందాలుగా ఏర్పడి టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యుక్త వయసు ఉన్న పశువుల్లో బలహీనంగా ఉండి, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకుతుందన్నారు. వ్యాధి సోకిన పశువులు కోలుకోవడానికి ఆరు మాసాలు పడుతుందని తెలిపారు. మిగిలిన గ్రామాల్లో కూడా పాడి పశువు



టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

లకు పోషకులు సహకరించి తమ పశువులకు సిబ్బందితో టీకాలు వేయించాలని కోరారు. సిబ్బంది రఫీ అహ్మద్, లక్ష్మణ్ రావు, కొండలరావు, కిరణ్, భాస్కర్, జాన్ బి, కరీం, వెంకటేశ్వర్లు, చంద్రిక, గోపాల మిత్రలు పాల్గొన్నారు.